## విద్యార్థుల సంక్షేమం కోసమే అల్పాహారం

### జడ్పీ సీఈవో రాంరెడ్డి

వర్ధన్నపేట, అక్టోబర్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిందని వరంగల్ జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి అన్నారు. ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యంగా పెరుగుతారని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. నిరుపేదలు తమ పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు ఇబ్బందులకు గురవుతారని, దీంతో పిల్లల్లో సరైన ఎదుగుదల లేక అనారోగ్యంగా తయారవుతారని అన్నారు. అందుకే సీఎం కేసీఆర్ పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారని ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఇచ్చిన మెనూ ప్రకారం నిర్వాహకులు రోజు ఉదయాన్నే పాఠశాలకు రాగానే విద్యార్థులకు అల్పాహారం అందించాలని సూచించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, సర్పంచ్ సాంబయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఇల్లంద పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న జడ్పీ సీఈవో రాంరెడ్డి

## పంట నష్ట పరిహారం చెక్కుల పంపిణీ

పర్వతగిరి, అక్టోబర్ 6: మండలంలోని జమాల్‌పురంలో రైతులకు మొక్కజొన్న పంట నష్టపరిహారం చెక్కులను సర్పంచ్ పిడుగు రేణుక సాయిలు శుక్రవారం అందించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రైతాంగానికి ఎంతో మేలు చేస్తున్నారని సర్పంచ్ పేర్కొన్నారు. రైతు సమన్వయ కమిటీ బాధ్యుడు బాల్య వెంకటరాజు గౌడ్, పీ.సాయిలు, ఏఈఓ రాకేశ్, బండి దేవేందర్, సంపత్, సదయ్య, ఉపేంద్ర, శ్రీనివాస్, పిడుగు రజిత, బండి భిక్షపతి, రమేశ్, కొల్లూరి సంపత్, బండి మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.


పంట నష్ట పరిహారం చెక్కులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ రేణుకా సాయిలు

## 17 నుంచి రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

హసన్‌పర్తి, అక్టోబర్ 6: ఈనెల 17 నుంచి 19 వరకు హసన్‌పర్తిలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. జిల్లాకు నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయాలు, ఐఐటీ, ఐఐఎం వంటి అనేక విద్యాసంస్థలు రాష్ట్రానికి కేటాయించకుండా తెలంగాణ విద్యార్థులపై కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. జిల్లా అధ్యక్షుడు ప్రణీత్ గౌడ్, కార్యదర్శి సంతోష్, శరత్, శ్రీనివాస్, రవితేజ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

## బీఆర్ఎస్ కార్యాలయ కార్యదర్శిగా సింహాద్రి

రాయపర్తి, అక్టోబర్ 6: బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయ కార్యదర్శిగా పార్టీ యూత్ సీనియర్ నాయకుడు ఉబ్బని సింహాద్రిని నియమిస్తున్నట్లు ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్‌తో కలిసి వెల్లడించారు. తన నియామకానికి సహకరించిన వారికి సింహాద్రి కృతజ్ఞతలు తెలిపారు.


సింహాద్రి


ఇల్లందలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అప్పారావు


పెర్కవేడులో చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ చిన్నాల తారాశ్రీ రాజబాబు

# మహిళల ఆత్మగౌరవాన్ని పెంచిన సీఎం కేసీఆర్

### ఎంపీపీ అన్నమనేని అప్పారావు

వర్ధన్నపేట, అక్టోబర్ 6: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మహిళల ఆత్మగౌరవాన్ని పెంచారని ఎంపీపీ అన్నమనేని అప్పారావు అన్నారు. మండలంలోని ఇల్లంద గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగను పేద కుటుంబాల మహిళలు కూడా సంతోషంగా జరుపుకోవాలని సీఎం కేసీఆర్ ఉచితంగా చీరెలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఆడపడుచులకు తోబుట్టువులా చీరెలను పెడుతున్నారని పేర్కొన్నారు. ముస్లింలకు రంజాన్ పండుగకు, క్రైస్తవులకు క్రిస్మస్ పండుగకు కానుకలను అందిస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజల సంతోషం, సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్న సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వాన్ని మహిళలు ఆశీర్వదించాలని ఎంపీపీ కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఉపసర్పంచ్ రాజ్‌కుమార్, దేవాలయ చైర్మన్ వేణుగోపాల్‌రావు, అధికారులు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

### పెర్కవేడులో..

రాయపర్తి: రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ సర్కార్ పంపుతున్న సారె బతుకమ్మ చీరె అని మండలంలోని పెర్కవేడు సర్పంచ్ చిన్నాల తారాశ్రీ రాజబాబు, ఎంపీటీసీ బండి అనూష రాజబాబు అన్నారు. ప్రభుత్వం పంపిన బతుకమ్మ చీరెలను శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళలకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ బతుకమ్మ చీరెలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆజ్మీరా వెంకటేశ్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి, గ్రామ నాయకులు ఆకుల సమ్మయ్య, మాకినేని పెద్ద కృష్ణారావు, నిమ్మల రాజు, తోటకూరి మల్లయ్య, గడ్డం సంధ్యారాణి, బొమ్మెర రమాదేవి, అలివేలు మంగమ్మ, ముంజా రాజు పాల్గొన్నారు.

# ఉషా దయాకర్‌రావు పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 6: మండలంలోని కొత్తూరుకు చెందిన బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు, రైతు బంధు సమితి జిల్లా కమిటీ డైరెక్టర్ మందాడి సుదర్శన్‌రెడ్డి తండ్రి మందాడి సోమిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు శుక్రవారం సోమిరెడ్డి చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, మండల నాయకులు గారె నర్సయ్య, కోదాటి దయాకర్‌రావు, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, వనజారాణి, పూస మధు, ఎండీ.నయీం, దొమ్మాటి సుభాష్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, వలబోజు హరిప్రసాద్, ఎల్లస్వామి, కన్నెకంటి శ్రీనివాస్‌రెడ్డి, బిల్ల సుభాష్‌రెడ్డి, కుల్లా వెంకన్న, కందికట్ల రాజయ్య, ఆవుల కేశవరెడ్డి, చిర్ర కిశోర్‌కుమార్, మాలోత్ దేవేందర్‌నాయక్, పుల్లా ఎల్లాగౌడ్, కర్ర ప్రవీణ్‌రెడ్డి, రాజ్యానాయక్, గుగులోత్ సోమన్న పాల్గొన్నారు.


సోమిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉషా దయాకర్‌రావు

## గృహలక్ష్మీ నిర్మాణాలకు ముగ్గులు

పర్వతగిరి, అక్టోబర్ 6: మండలంలోని చింతనెక్కొండలో గృహలక్ష్మీ పథకంలో భాగంగా శుక్రవారం లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గటిక సుష్మా మహేశ్, గ్రామ ఇన్‌చార్జి వరంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతంగౌడ్, ఉపసర్పంచ్ దర్నోజు దేవేందర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు తాళ్లశెట్టి రఘు, ఎంపీటీసీలు మౌనికా రాజు, సుభాషిణీ వాసు, కార్యదర్శి జీడి ప్రసాద్, వార్డు సభ్యులు జీడి గట్టయ్య, మడూరి రాజు, నాయకులు రాజు, నాగరాజు, లబ్ధిదారు యాట సాంబరాజు పాల్గొన్నారు.


ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

# కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

హసన్‌పర్తి, అక్టోబర్ 6: కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వరంగల్ రీజినల్ కోఆర్డినేటర్ ఎస్.విద్యారాణి అన్నారు. జయగిరి రోడ్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (భూపాలపల్లి)లో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆమెతోపాటు కేయూ ఉప పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ తిరుమలదేవి హాజరై మాట్లాడారు. అధ్యాపకులు బోధించినప్పుడు విద్యార్థులు శ్రద్ధగా వినాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఎదగాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్, వివిధ ప్రలోభాలకు లోను కాకుండా ఉండాలని సూచించారు. విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ శారద, వరంగల్ వెస్ట్ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ శిరీష, సీఏ తుమ్మగోపి పాల్గొన్నారు.



డాన్స్ చేస్తున్న విద్యార్థినులు

## పోలీస్ ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

పర్వతగిరి, అక్టోబర్ 6: ఇటీవల విడుదలైన టీఎస్ పోలీసు ఉద్యోగ ఫలితాల్లో రావూర్‌లో నలుగురు ఉద్యోగాలను సాధించడంపై సర్పంచ్ బండి సంతోశ్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన గుగులోత్ చందూలాల్, సుమన్, మురళి, మౌనిక ఉద్యోగాలకు ఎంపిక కాగా వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమ్మిలాల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గట్టికొప్పుల రాజు, రమేశ్, యాకయ్య, నాగరాజు, దేవీలాల్ సన్మానించి అభినందించారు.


యువకులను సన్మానిస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్

## కంఠమహేశ్వర ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

పర్వతగిరి, అక్టోబర్ 6: మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న కంఠమహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు శుక్రవారం రూ.లక్ష చెక్కును విరాళంగా అందించారు. ఉపసర్పంచ్ రంగు జనార్దన్‌గౌడ్, ఎంపీటీసీ మాడుగుల రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్‌గౌడ్, గౌడ సంఘం సర్పంచ్ పుల్లూరు సారయ్యగౌడ్, ఉపసర్పంచ్ రంగు వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి తీగల వీరస్వామి గౌడ్, డైరెక్టర్లు కక్కర్ల ఏకాంబరం, దొనికెన దయాకర్, జనగాం శ్రీనివాస్, మడ్డి వెంకటేశ్వర్లు, బత్తిని రాజు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


రూ.లక్ష విరాళం అందిస్తున్న సర్పంచ్ మాలతీ సోమేశ్వర్‌రావు